



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
బుధవారం | 24 సెప్టెంబర్ 2025
పేజీలు 8

# రెవెన్యూలో రాబంధు(వు)లు

**ఇండ్ల వద్దే పెటిల్మెంట్ల పర్వం**

లావాదేవీలకు ప్రత్యేక బంధం

కింద నుండిపై దాకా ఇదే తంతు,,,

పని కావాలంటే ఇంట్లో వాళ్ళను ప్రసన్నం చేసుకోవలసిందే


జీతంతో పని లేదు, పైసా కొట్టు పని పట్టు,,,

## అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా కొందరు అధికారులు,,,



ఇంతవరకు రాజకీయాలలోనే చూసిన రాబంధు(వు)ల పెత్తనం ఇప్పుడు రెవిన్యూ శాఖను పట్టిపీడిస్తోంది. ఒకప్పుడు రెవిన్యూ అధికారులను దర్శనం చేసుకుంటే చాలు తమపని అయి పోతుంది, లేదా కార్యాలయాలకు వెళ్లి అర్జీ పెడితేచాలు తమపని అయి పోతుంది అనుకునే ప్రజలకు నేడు ఈ రాబంధువుల పెత్తనం ఎక్కువ అవడంతో ముందుగా రాబంధు వులకు మేత వేసి వారి కటాక్షం తీసుకుని రెవిన్యూ కార్యాల యాలకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.






2లో

# సమాజ సేవా స్వాప్నికుడు, నిస్వార్థ ప్రజా సేవకుడు డాక్టర్ అప్పినపల్లి

- పుట్టినరోజు వేళ కొనియాడిన ప్రముఖులు
- పేదలకు మరింతగా సేవలు అందించాలని ఆకాంక్ష
- పారిశుధ్య కార్మికులు, చైతన్య సంస్థ చిన్నారులకు అన్నదానం

మదనపల్లె,మేజర్ న్యూస్ : సమాజ సేవా స్వాప్నికుడు, నిస్వార్థ ప్రజా సేవకుడు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి అని పలువురు పేర్కొన్నారు.మదనపల్లి బైపాస్ రోడ్ అనుపత్రి,దేవత నగర్ సందులగల చైతన్య

మిగతా 2లో



# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన పోతుగుంట

-శ్రీశైలం పవిత్రత ను కాపాడుతాం,,

-ట్రస్ట్ ఛైర్మన్‌గా అవకాశం ఇచ్చిన వారికి రుణపడి ఉంటా

అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్: శ్రీశైలం దేవస్థానం ఛైర్మన్ గా నియమితులైన పోతుగుంట రమేష్ నాయుడు మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. విజయవాడ లోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి స్వామివారి చిత్రపటం, ప్రసాదము అందజేయడం జరిగింది. శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ గా అవకాశం కల్పించినందుకు వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మీకు ఇచ్చిన పదవిని బాధ్యతగా నిక్కచ్చిగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని భక్తులకు మెరుగైన సౌకర్యవంతమైన వసతులు కల్పిస్తూ, సామాన్య భక్తులకే అధిక ప్రాధాన్యత ఇస్తూ స్వచ్ఛభారత్ కు ప్రాధాన్యత పనిచేయాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ నాకు శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్‌గా అవకాశం కల్పించిన నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, బీజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌కి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కి, బీజేపి కేంద్ర రాష్ట్ర పెద్దలకు వివిధ క్షేత్రాల పెద్దలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



